క్లుప్తంగా

'బీఆర్ఎస్ నేతలదే బాధ్యత'

భిక్కనూరు: రామేశ్వర్‌పల్లిలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లల్లోకి నీరు రావడానికి పూర్తి బాధ్యత బీఆర్ఎస్ నేతలే వహించాలని ఎంపీటీసీ సభ్యుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మద్ది శ్యామల అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. 2007లో మూడు ఎకరాల 11 గుంటల స్థలాన్ని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కొనుగోలు చేశారని, 2016లో అందులో కొంత స్థలాన్ని డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం కేటాయించారన్నారు. చెరువులో నీరు నిండితే ఈ స్థలంలోకి నీరు వస్తుందని ముందే ఊహించి తాము డబుల్ బెడ్ రూముల బేస్‌మెంట్ ఎత్తు పెంచాలని తాము సూచించినప్పటికి అధికారులు, బీఆర్ఎస్ నేతలు పట్టించుకోకుండా ఆఘమేఘాల మీద నాణ్యత లేకుండా నిర్మించారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.25 లక్షలను మంజూరు చేయించి ఉంటే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లల్లోకి నీరు వచ్చేది కాదన్నారు.

వైద్య శిబిరం



బాన్సువాడ రూరల్: కోనాపూర్‌లో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ శిబిరంలో హన్మాజీపేట్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ శ్రావణ్‌రెడ్డి, పల్లె దవాఖాన డాక్టర్ భాగ్య రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరాన్ని గ్రామ సర్పంచ్ వెంకటరమణరావు సందర్శించారు. ఏఎన్ఎం శోభ, ఆశావర్కర్ పల్లవి పాల్గొన్నారు.

శేర్‌శంకర్ తండాలో..

రాజంపేట: శేర్‌శంకర్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం ఎర్రాపహాడ్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తండాలోని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచించారు.

వరి పంట పరిశీలన

బిచ్కుంద(జుక్కల్): బండారెంజల్, గుండెనెమ్లి, బిచ్కుందలో గురువారం ఏవో పోచయ్య వరి పంటను పరిశీలించారు. పంటకు చీడ పీడలు వ్యాపిస్తున్నాయని రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రొపికొనాజోల్ 250 మి.లీ, క్లోరో పైరీపాస్ 350 మి.లీ, కార్బో హైడ్రో క్లోరైడ్ 400 మి.లీ మందును రైతులు నీటిలో కలిపి ఎకరాకు పిచికారీ చేయాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.

వీహెచ్‌పీ ఆవిర్భావ దినోత్సవం



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో వీహెచ్‌పీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గోపాల స్వామి ఆలయంలో భారత మాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ నాయకులు వినోద్, హరి, భరత్, రాహుల్, తులసి, విద్యాసాగర్ తదితరులున్నారు.

ఎస్సైని సన్మానించిన బీజేపీ నాయకులు



రాజంపేట: రాజంపేట ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సంపత్‌ను గురువారం బీజేపీ నాయకులు సుధాకర్ రెడ్డి, నరేందర్, సురేష్, కృష్ణ, అజయ్‌లు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మండలానికి ఉన్నత సేవలు అందించి మండలాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

ప్రభుత్వ విప్‌నకు..



కామారెడ్డి టౌన్: కామారెడ్డి ఆర్టీసీ డిపోకు నూతనంగా వచ్చిన డిపో మేనేజర్ ఇందిర గురువారం ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఆమె బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్ట మొదటిసారిగా ప్రభుత్వ విప్‌ను కలిశారు. కామారెడ్డి డిపో అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఆర్టీసీ అధికారిణి వసుంధర తదితరులున్నారు.



మద్నూర్‌లో..



లింగంపేటలో ఉట్టి కొడుతున్న బలరామకృష్ణులు



శ్రీ కృష్ణ మందిరంలో పూజల్లో పాల్గొన్న బీజేపీ నేత వెంకట రమణారెడ్డి



దేవునిపల్లి శ్రీ కృష్ణుడి ఆలయంలో..

ఘనంగా గోకులాష్టమి వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపి, సత్యభామ వేషధారణలలో అలరించారు. శ్రీకృష్ణ, ఇస్కాన్ మందిరాల్లో ప్రత్యేక పూజలు చేసి ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్, గాంధారి మండలం చద్మల్ తండా, బీర్మల్ తండాలను సందర్శించి కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. లంబాడీల సాంప్రదాయ సంగీత వాయిద్యం నగారా మ్రోగించి లబానాలతో కలిసి నృత్యం చేశారు.



జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణ ధ్యాన మందిరంలో ఉట్టి కొడుతున్న చిన్నారులు



భిక్కనూరులో చెట్టెక్కిన చిన్ని కృష్ణుడు



గోపాల్‌పేటలో నృత్యప్రదర్శన



బీబీపేటలో ఉట్టికొడుతూ..



గండిమాసానిపేటలో కోలాటం



గాంధారి: వేడుకల్లో నగారా మ్రోగిస్తున్న ఎమ్మెల్యే సురేందర్



జంగంపల్లి మురళీకృష్ణ మందిరంలో దోలారోహణం



సదాశివనగర్ శ్రీ కృష్ణ మందిరంలో..



శ్రీకృష్ణుడి వేషధారణలో..







రాధ, కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



మహమ్మద్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో..

అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారు

మద్నూర్(జుక్కల్): పట్టణ స్థాయి నుంచి గ్రామీణ ప్రాంతం వరకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే హన్మంత్ సింధే పేర్కొన్నారు. హండెకేలూర్, లచ్చన్ గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే సింధే ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. సర్పంచ్ గఫార్, పార్టీ మండల అధ్యక్షుడు బస్సీపటేల్, సలాబత్‌పూర్ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నర్సింలుగౌడ్ తదితరులున్నారు.



సింధే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నేతలు

'రెగ్యులరైజ్ చేస్తేనే విధులకు వస్తాం'

ఎల్లారెడ్డి: హోంగార్డులను రెగ్యులరైజ్ చేసేంత వరకు విధులకు హాజరయ్యే ప్రసక్తే లేదని హోంగార్డుల సంఘం ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు అర్జున్ గౌడ్, మొగులయ్యలు అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఉద్యోగానికి భద్రత లేదని, వేతనాలు సక్రమంగా రాకపోవడంతో హైద్రాబాద్‌లో హోంగార్డు రవీందర్ మనస్తాపానికి గురై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడని, ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అన్నారు. ఆయనకు మద్దతుగా జిల్లాలో వంద మంది హోంగార్డులు విధులను బహిష్కరించినట్లు వారు తెలిపారు. హోంగార్డులు శంకర్, అక్బర్ తదితరులున్నారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



దోమకొండ: మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద గురువారం కృష్ణాష్టమి సందర్భంగా స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు సందెల అబ్బయ్య, సిద్ధరాములు, స్వామి, జెడ్పీటీసీ సభ్యులు తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద ,సర్పంచ్ నల్లపు అంజలి పాల్గొన్నారు.

సాయి మందిరంలో శ్రావణమాస పూజలు

కామారెడ్డి రూరల్: ఉగ్రవాయి శివారులోని సాయి మందిరంలో గురువారం శ్రావణమాస నాల్గవ గురువారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జూకంటి సుమితా జనార్దన్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు బచ్చు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు బాన్సువాడ బంద్‌కు పిలుపు

బాన్సువాడ: సనాతన హిందూ ధర్మాన్ని అంతం చేయాలన్న తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం హిందూ వాహిని ఆధ్వర్యంలో బాన్సువాడ బంద్‌కు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం హిందూ వాహిని ఆధ్వర్యంలో బైక్‌లపై ర్యాలీ నిర్వహించి బంద్‌కు వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలు బంద్‌లో పాల్గొనాలని అన్నారు.

ఇసుక వేలం పాట

బిచ్కుంద(జుక్కల్): స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఇసుక వేలం పాట నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బాయికాడి లక్ష్మణ్ తెలిపారు. అక్రమంగా ఇసుకను బోలెరో వాహనాల్లో 10 రోజుల క్రితం తరలిస్తుండగా అధికారులు పట్టుకొని కేసు నమోదు చేశారని, దీంతో కోర్టు ఆదేశాల మేరకు ఇసుక వేలం పాట నిర్వహిస్తున్నామన్నారు.

సీతారామ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన

బాన్సువాడ రూరల్: పోచారం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామ ఆలయంలో శుక్రవారం నుంచి 3 రోజుల పాటు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. దేవాదాయశాఖ ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, తన స్వగ్రామంలో ఆలయాన్ని నిర్మించిన స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తొలిరోజు పూజా కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొననున్నట్లు గ్రామ సర్పంచ్ పరిగెరాధ తెలిపారు. పోచారం గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. 3 రోజుల పాటు అన్నదానం ఉంటుందన్నారు.

నా మట్టి నా దేశం కార్యక్రమం ప్రారంభం

కామారెడ్డి టౌన్: బీజేపీ కామారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని రాష్ట్ర నాయకుడు, హన్మకొండ జిల్లా బీజేపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉప్పునూతల మురళీధర్‌గౌడ్ గురువారం ప్రారంభించారు. పట్టణ వార్డుల్లో ప్రతి ఇంటి నుంచి మట్టి సేకరించారు. దేశవ్యాప్తంగా అమరవీరులను గౌరవించడం కోసమే నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అమరవీరుల త్యాగాలను పదిలపరుచుకోవడం కోసం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఈనెల 31 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నీలం చిన్న రాజులు, నేతలు ఎంజీ వేణుగోపాల్ గౌడ్, కడెం శ్రీకాంత్, జూలూరు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో మట్టి సేకరిస్తున్న బీజేపీ నాయకులు

శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి



రామారెడ్డిలో మాట్లాడుతున్న ఎస్సై సుధాకర్



ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న ఎస్సై గణేశ్

రామారెడ్డి(ఎల్లారెడ్డి): వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని రామారెడ్డి ఎస్సై సుధాకర్ సూచించారు. గురువారం రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేష్ మండపాల నిర్వాహకులు విద్యుత్ వినియోగం చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, చెరువులన్నీ నిండుకుండలను తలపిస్తున్నాయని, నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్త నిమజ్జనం చేయాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద ప్రతిరోజు ఇద్దరు కాపలా ఉండాలని సూచించారు. ప్రజాప్రతినిధులు గణేష్ మండపాల నిర్వాహకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో గణేశ్ మండలి నిర్వాహకులతో సమావేశం

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై గణేష్ సూచించారు. గురువారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో గణేష్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. పోలీసు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ నాయకుల పాదయాత్రలు



దోమకొండలో పాదయాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



మాచారెడ్డిలో..



రామారెడ్డిలో కాగడాలతో ర్యాలీ



బాన్సువాడలో..

- భారత్ జోడో యాత్ర ఏడాది పూర్తయిన సందర్భంగా..

సాక్షి నెట్‌వర్క్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో గురువారం పాదయాత్రలు నిర్వహించారు. ప్రధాన చౌరస్తాల నుంచి పార్టీ కార్యాలయాలకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నిర్వహించిన పాదయాత్ర విజయవంతంగా ముగిసిందని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ పాదయాత్ర ప్రారంభించగానే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

కుంగిపోతున్న శబరిమాత చెరువు కట్ట

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమం పక్కన ఉన్న చెరువు కట్ట కుంగిపోవడంతో గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఐదు రోజుల నుంచి వర్షం తెరపివ్వకుండా కురియడంతో కట్ట రోజురోజుకు బలహీన పడుతోంది. చెరువు మరమ్మతుల కోసం ప్రభుత్వం గతంలో రూ.కోటి 50 లక్షలు మంజూరు చేసింది. దీంతో గత సంవత్సరం ఈ చెరువు మరమ్మతులు చేశారు. దీంతో చెరువు లోతు పెంచడంతో పాటు చెరువు మూడు దిక్కుల కట్టలను నిర్మించారు. సంవత్సరం లోపే చెరువు కట్టలకు రంధ్రాలు పడడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ చెరువు కింద సుమారు 150 ఎకరాల వరకు పంటలు ఉన్నాయి. ఈ కట్ట తెగిపోతే చేతికి వచ్చిన పంటలు నీట మునిగే అవకాశముంది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే కట్ట బలహీనమైందని, వెంటనే అధికారులు స్పందించి కట్ట తెగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



చెరువుకు కట్ట ఏర్పడ్డ పగులు

బీజేపీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బెల్‌గావ్ దక్షిణ ఎమ్మెల్యే అభయ్ కుమార్ పాటిల్

కామారెడ్డి టౌన్: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో అన్ని స్థానాల్లో బీజేపీ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కర్ణాటక రాష్ట్రం బెల్‌గాం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి అభయ్ కుమార్ పాటిల్ కోరారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో జహీరాబాద్ పార్లమెంట్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీజేపీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లలన్నారు. బూత్ స్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణం పటిష్టం చేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలో 9 స్థానాల్లో బీజేపీ జెండా ఎగరాలన్నారు. పీఎం నరేంద్ర మోదీ పాలనలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరించాలని సూచించారు. రాబోయే రోజుల్లో మండల, గ్రామీణ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అరుణతార, నారాయణ్‌ఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, కామారెడ్డి అసెంబ్లీ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి, రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తేలు శ్రీనివాస్, బాపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేతలు

సంక్షిప్తం

స్పీకర్‌కు సంపూర్ణ మద్దతిస్తూ తీర్మానం



బాన్సువాడ: రుద్రూర్ మండలం రాయకూర్ గ్రామానికి చెందిన పలు కులసంఘాల ప్రతినిధులు చేసిన మద్దతు తీర్మానాల పత్రాలను గురువారం బాన్సువాడలో స్పీకర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయా కులసంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ.. తమ గ్రామానికి అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలను కల్పించడమే కాకుండా కుల సంఘాల భవనాలను నిర్మించారని తెలిపారు. అన్ని విధాలా అభివృద్ధి చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డికే వచ్చే ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు ఇస్తామని, ఆయన వెంటే మేముంటామని గ్రామస్తులు తెలిపారు. రాయకూర్ సర్పంచ్ బేగరి గంగారం, ఉప సర్పంచ్ పందిరోళ్ల గంగారం, పార్టీ గ్రామ అధ్యక్షులు లక్ష్మయ్య, కుల సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

బాన్సువాడ నుంచి బీజేపీ టికెట్ కోసం దరఖాస్తు



బాన్సువాడ: బాన్సువాడ నియోజకవర్గం నుంచి బీజేపీ టికెట్ తనకే ఇవ్వాలని కోరుతూ గురువారం బాన్సువాడ మండలం తిర్మలాపూర్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన శంకర్‌గౌడ్ రెండేళ్ల క్రితం బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. బాన్సువాడ నుంచి బీజేపీ తరపున పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని కోరారు.

ఎల్లారెడ్డి నుంచి..



తాడ్వాయి(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తాడ్వాయి మండలంలోని దేమికలాన్ గ్రామానికి చెందిన బంగ్లా చైతన్యగౌడ్ హైదరాబాద్‌లో దరఖాస్తు చేసుకున్నట్లు బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్‌రావు తెలిపారు. బీజేవైఎం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న చైతన్యగౌడ్ తన కార్యకర్తలతో కలసి గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారన్నారు. చైతన్యగౌడ్‌కు ఆర్ఎస్ఎస్‌తో అనుబంధం ఉంది. ఏబీవీపీలో దీర్ఘకాలికంగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో, విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొన్నారు.